విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

వీరేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - ముమ్మిడివరం/ ఐ పోలవరం : మురమళ్ళ మహాశివరాత్రి మహా పర్వదినం పురస్కరించుకొని మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం శివనామ స్మరణతో మారు మోగింది. శని త్రయోదశి పర్వదినం కావడంతో తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి పంచామృతాభిషేకాలు కుంకుమ నిర్వహించుకొన్నారు. 515 పంచామృతాభిషేకాలు 882 లఘు న్యాస పూర్వక అభిషేకాలలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఛైర్మన్ పెన్మత్స వాసురాజు కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుస్తు ఏర్పాట్లలో భాగంగా భారీ క్యూ లైన్లు ఏర్పాటు చేశారు చంటి పిల్లలకు పాలు బిస్కట్లు తోపాటు మెడికల్ సదుపాయం కల్పించారు. సుమారు 25 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొన్నట్లు అంచనా. వీరేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న పలువురు ప్రముఖులు మహాశివరాత్రి మహా పర్వదినం పురస్కరించుకొని స్వామి వారిని ముమ్మిడివరం శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, మాజీ శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల, కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్ల, అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత రాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వీరికి ఆలయ మర్యాదలతో ఛైర్మన్ పెన్మత్స రాజు, కార్యానిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఘనస్వాగతం పలికి ప్రత్యేక దర్శనం అనంతరం ఘనంగా సత్కరించారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మధురపూడి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా కొద్ది వారితో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం గురించి వివరాలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు నాయుడు పలు సూచనలు చేశారు.

చంద్రబాబు పర్యటనకు అనుమతి ఇవ్వనందుకు నిరసన

విశాలాంధ్ర - అమలాపురం : అనపర్తిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో అనపర్తి నియోజకవర్గంలో పోలీసులు అడ్డుకొని ముందుగా ర్యాలీకి అనుమతి ఇచ్చి అనంతరం లేదని అడ్డగించిన కారణంగా అమలాపురం నియోజకవర్గంలో నల్ల వంతెన వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అమలాపురం పట్టణ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి దత్తుడు, మాకిరెడ్డి పూర్ణిమ, కుసుమ సూర్య మోహన్ రావు, బొర్రా వెంకటేశ్వరరావు, వలవల శివ రావు, ఒత్తులు సాయి, కాశిన జయనాథ్, శెట్టి బత్తుల దీన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక కుటుంబానికి సీపీఎం నాయకుల పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం : కాట్రేనికోన మండలం చిర్ర యానాం గ్రామంలో అత్యాచారం జరిగిన బాలిక కుటుంబాన్ని సీపీఎం బృందం సందర్శించి ఓదార్చింది. నిందితులకు కఠినంగా శిక్ష పడేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే పరామర్శించకపోవడం బాధాకరం అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. కేసును రాజీ చేయాలని ప్రయత్నించిన వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులలో ఒకరైన సర్పంచ్ కుమారుడని అందుకు బాధ్యత వహిస్తూ సర్పంచ్ తన పదవికి రాజీనామా చేయాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పశ్చిమాల వసంత కుమార్, గుదే దుర్గాప్రసాద్, ముమ్మిడివరం సిపిఎం నాయకులు సకిలే సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మంగాదేవి, సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్ బాధితురాలు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు. సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. గ్రామ పెద్దలతోనూ మాట్లాడి ఇటువంటి చర్యలు జరుగుతున్నప్పుడు రాజీ ప్రయత్నాలు కాకుండా నిందితులకు కఠినంగా శిక్ష పడే విధంగా వ్యవహరించాలని గ్రామ పెద్దలను కోరారు.

విద్యార్థులు కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

విశాలాంధ్ర - గోపాలపురం : విద్యా ర్థులు కృషి పట్టుదలతో విద్యతోపాటు ఏదైనా సాధించవచ్చని ప్రిన్సిపాల్ టీ. ఉమాదేవి అన్నారు. గోపాలపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని కె. వినూత్న జిల్లా స్థాయిలో జరిగిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 15,16 తేదీలలో రాజమహేంద్రవరంలో శ్రీ సత్య సాయి గురుకులంలో జరిగిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నదని తెలిపారు. ఇందులో సాఫ్ట్వేర్ ఆప్స్ అనే థీమ్ లో పేషెంట్ మోనిటరింగ్ సిస్టం అనే ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో కే. వినూత్న పదో తరగతి సాధించినట్లు తెలిపారు. స్టేట్ లెవెల్ కు ఎంపిక అవడం ఎంపికైనట్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ అబ్రహం చేతులమీదుగా మెడల్ , సర్టిఫికెట్ అందుకున్నదని తెలిపారు. ఆటల్ టింకరింగ్ ప్రదర్శనలో ఎస్.అనూష తొమ్మిదవ తరగతి విద్యార్థిని స్మార్ట్ బ్లైండ్ స్టిక్ అనే ప్రాజెక్టును ప్రదర్శించిందని అన్నారు. పాఠశాలలోని విద్యార్థినిలు నీలిమ ఏడవ తరగతి, ఎల్ .స్వప్నా ఆరో తరగతి బెంగళూరులో జరిగిన నేషనల్ లెవెల్ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ గ్రాండ్ ఫినాలే లో పాల్గొన్నట్లు తెలిపారు. గోపాలపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో, వివిధ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థినులను, వీరికి సహకరించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

చిర్రయానం అత్యాచారం కేసులో నిందితులకు రిమాండ్

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని చిర్రయానం గ్రామంలో మైనర్ బాలిక పై అత్యాచారం పాల్పడిన ఐదుగురు యువకులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఓలేటి బ్రహ్మ తేజ, ఓలేటి తులసీరావ్, ఓలేటి ధర్మారావు, మల్లాడి వంశీ, అర్ధాని వీరబాబు లను శుక్రవారం రాత్రి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 16వ తేదీన బాధితురాలు తండ్రి ఇల్లింగి కామేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సామూహిక అత్యాచార సంఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. అత్యాచార సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పోలీసుల రంగంలో దిగి నిందితులను అరెస్టు చేశారు. ఈ అమానుష సంఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతిపక్ష పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. అమలాపురం డిఎస్పి మాధవ రెడ్డి, ముమ్మిడివరం సిఐజానకిరామ్ ఆధ్వర్యంలో కాట్రేనికోన ఎస్సై టి శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ అత్యాచార సంఘటన పై పోలీసులు ఆలస్యంగా కేసును నమోదు చేసినా విచారణ పక్కగా చేసి కోర్టుకు నిందితులను హాజరు పరిచారు.

భావితరాల భవిష్యత్తు కోసమే పోరాటం

మాజీ సీఎం చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర - అనపర్తి : నా పోరాటం రాష్ట్ర ప్రజలు, పిల్లలు, భావితరాల భవిష్యత్తు కోసమేనని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని నేడు సమాజంలో ప్రజలంతా ఎన్నో బాధలు ఎదుర్కొంటున్నారని మరో పక్క ఆర్థిక పరిస్థితి బాగోలేదని అన్ని వృత్తులు దెబ్బతిన్నాయని మరోపక్క ఏ పని కొనసాగడం లేదని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి అనపర్తి నియోజకవర్గం లో పర్యటన ముగిసిన అనంతరం విమానంలో చంద్ర బాబు బయలుదేరవలసి ఉండగా పోలీసులు సభను అడ్డుకోవడం, ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడం సుమారు ఏడు కిలోమీటర్ల దూరం నుంచి నడిచి వచ్చి సభలో పాల్గొనడం ఆలస్యం కావడంతో ఆ రాత్రికి అనపర్తి మండలం పొలమూరులోనే చంద్రబాబు బస చేశారు.అనంతరం శనివారం ఉదయం స్థానిక సి డి ఆర్ ఆస్పత్రిలో చంద్రబాబు బహిరంగ సభ సందర్భంగా ఏర్పడిన ఉద్రిక్తతలో గాయపడి చికిత్స పొందుతున్న చంద్ర దండు అధ్యక్షులు ప్రకాష్ నాయుడు, రవిని చంద్రబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. సి డి ఆర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కర్రి సునీల్ కుమార్ రెడ్డిని చికిత్స పొందుతున్న వ్యక్తుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. పోలీసులకు సహాయ నిరాకరణ కొనసాగుతుందని చట్టాన్ని గౌరవించండి, చట్టపరకారం పనిచేయండి అప్పుడే మీకు పూర్తిగా సహకరిస్తానని మాజీ సీఎం చంద్రబాబు పోలీసులను ఉద్దేశించి అన్నారు. చంద్రబాబుతో పాటు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కె ఎస్ జవహర్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి, మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పార్టీ మండల అధ్య క్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పారిశ్రామిక ప్రమాదాలను నివారించాలి

-కార్మికులకు సంక్షేమ చట్టాలు అమలు చేయాలి
-అఖిలపక్షం డిమాండ్

విశాలాంధ్ర - కాకినాడ : పరిశ్రమలో పనిచేసే కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించాలని, పారిశ్రామిక ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, పరిశ్రమల తనిఖీలను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్జీవో హోం నందు జరిగిన అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పీఎస్ నారాయణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేశ్వరరావు, ఐఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, టిఎన్టియుసి నగర అధ్యక్షులు గదుల సాయిబాబు, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఆర్పిఐ రాష్ట్ర కార్యదర్శి పిట్టా వరప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడ కొండ, దళిత హక్కుల పోరాట కమిటీ నాయకులు శాఖ రామకృష్ణ, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, ఆంధ్ర మాల మహానాడు నాయకులు సిద్ధాంతుల కొండబాబు, బహుజన్ సమాజ్వాది పార్టీ నాయకుడు సుబ్బు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ ఆర్పిఐ నాయకులు అయితాబత్తుల రామేశ్వరావు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల తనిఖీలను నిలుపుదల చేయడంతో, పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టానుసారం నైపుణ్యం లేని కార్మికులతో ప్రమాద భరిత ప్రాంతాలలో పనిచేయించడం వల్ల ప్రమాదాలు జరిగి అన్యాయంగా కార్మికులు చనిపోతున్నారని, తక్షణమే పరిశ్రమల్లో తనిఖీలను తరచుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్కిల్డ్ వర్కర్లు పనిచేయాల్సిన కోర్ యాక్టివిటీలో క్యాజువల్ కార్మికుల చేత పనిచేయించడం ఆపాలని అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించకుండా విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని డిమాండ్ చేస్తూ ఈనెల 27వ తారీఖున కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించాలని అఖిలపక్షంగా తీర్మానం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ వందన సమర్పణ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏఐటియుసి సీనియర్ నాయకులు పెద్దిరెడ్ల సత్యనారాయణ, సిపిఐ నాయకులు కేశవరపు అప్పలరాజు, ఐద్వా నగర ప్రధాన కార్యదర్శి జ్యోతి, ఎఐకెఎంఎస్ నాయకులు సూరిబాబు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ, జై భీమ్ భారత్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ సురేష్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంగ సూరిబాబు, దినేష్ కుమార్, వేణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లింల ఐక్యతను చాటిన ముస్లిం యువకులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ముస్లిం యువకులు హిందూ ముస్లింల ఐక్యతను చాటుకున్నారు. ఈ మేరకు స్థానిక జామియా మసీదు వద్ద శనివారం శివరాత్రి రోజు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అల్పాహారము, మజ్జిగ అందజేసి హిందూ పండుగలకు తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జామియా మసీదుకు చెందిన ముస్లిం యువకులు మాట్లాడుతూ హిందువులు పండుగలు అయిన తమ సొంత పండుగల భావించి భక్తులకు అల్పాహారం అందించడం ద్వారా హిందూ ముస్లింలు ఒకటే అన్న భావన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్ (దుచ్చెర్తి), ఎండి అమీర్, ఎస్ కే ఆలీషా, ఎస్కే బాబు ఖాన్, ఎండి నరేన్ ఖాన్, ఎన్కే షకీల్, సయ్యద్ గున్ను, ఎండి సర్దార్ తదితరులు ఉన్నారు.

ఏఎన్ఎంకు ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏలేశ్వరం అర్బన్ పిహెచ్‌సికి చెందిన అంబేద్కర్ నగర్ 3 సచివాలయం ఏఎన్ఎం మద్రి చిన్నమ్ములుకు బాలికా శిశు సంరక్షణ, గర్భస్థపిండ నిర్ధారణ చట్టంపై అవగాహన వంటి సేవలకు గాను గుర్తింపుగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారం కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణధికారి భాస్కరరావు మాట్లాడుతూ ఈ పురస్కారం తమ పిహెచ్‌సి ఏఎన్ఎంకు దక్కడం తమకు గర్వకారణం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాలికా సంరక్షణకు కట్టుబడి ఉండేందుకు అవగాహన కలిగి ఉండాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మాణిక్య కుమారి, ఎస్వి రమణ, శివ రత్నం, ఏఎన్ఎంలు, హెచ్‌ఏలు, ఆశాలు పాల్గొని చిన్నమ్ములుకు అభినందనలు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో బ్యాంక్ సేవలు

విశాలాంధ్ర - పెదపూడి : ప్రజలకు అందుబాటులో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్బీఐ కాకినాడ హెడ్ ఛీఫ్ మేనేజర్ లక్ష్మి కాంతరావు అన్నారు. పెదపూడి గ్రామంలో స్టేట్‌బ్యాంక్‌అఫ్ ఇండియా పెదపూడి బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సాయంకాలం సభ(రాత్రి శివిర్) శుక్రవారం రాత్రి జనార్దన్ స్వామి ఆలయం వద్ద నిర్వహించారు. స్థానిక బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మునేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ అన్ని రకాల బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకుని అందరు అభివృద్ధి చెందాలన్నారు. మునేంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంక్ ప్రజల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేస్తుందన్నారు. వివిధరకాల ప్రభుత్వ పథకాలతో కలిపి బ్యాంక్ రుణాలు పొందే అవకాశాన్ని అర్హులైన ఖాతాదారులు వినియోగించకోవాలన్నారు. అనంతరం ఎస్హెచ్‌జీ లబ్ధిదారులు ద్వారా రుణాలుగా రూ.20 కోట్ల చెక్కును ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ క్రాంతిపథం, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టాఫ్ రిపోర్టర్ వేధింపులు భరించలేక రిపోర్టర్ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - గోపాలపురం : పౌర సమాజానికి, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేసే విలేకరుల పట్ల సాటి విలేకరులు కుల వివక్షత పేరుతో దూషించడం అమానుష చర్య అని హెచ్ఎం టీవీ విలేఖరి పాముల నాగేంద్ర బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా హెచ్ఎంటివిలో విలేకరిగా తాను పనిచేస్తున్నానని తెలిపారు. తనతో పని చేసే పలు సామాజిక వర్గాల విలేకరులు చాలా చోట్ల కులం పేరుతో దూషించడం అవమానించడం జరుగుతుందని, ఈ విషయమై తన సాటి ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు తెలియజేశానని తెలిపారు. ప్రజా ప్రతినిధుల దృష్టిలోనికి కూడా ఇటీవల ఈ వ్యవహారాన్ని తీసుకెళ్లానని తెలిపారు. తనను పలుమార్లు దూషిస్తూ అవమానానికి గురి చేసిన సాక్షి న్యూస్ ఛానల్ టివి సున్నం శ్రీహరి, టీవీ5 రిపోర్టర్ ఉప్పనపల్లి ప్రసాద్, ఏబీఎన్ రిపోర్ట్ ఉప్పనపల్లి ప్రసన్న, ప్రైమ్ 9 న్యూస్ రిపోర్టర్ పృధ్వి, 99 న్యూస్ రిపోర్టర్ నాగబాబు, ఈ ఐదుగురు విలేకరులు చేస్తున్న అవమానాలకు తట్టుకోలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య ప్రయత్నం చేశానని తెలిపారు. తన చావుకు పైన తెలిపిన ఐదుగురే కారణమని వారిని కఠినంగా శిక్షించాలని వీడియోలో మాట్లాడాడు. తను ఆత్మహత్య చేసుకోవడానికి కొవ్వూరు బైపాస్ వంతెన వద్ద గోదావరి నదిలో దూకాడు. జాలర్లు గమనించి రక్షించడంతో ప్రాణాపాయం తప్పింది. జాలర్లు కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎ. శ్రీనివాసరావు తెలిపారు.

భారీ సంఖ్యలో శివాలయాలకు భక్తులు

విశాలాంధ్ర - కిర్లంపూడి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భారీ సంఖ్యలో శివాలయాలకు భక్తులు భారీ సంఖ్యలో క్యూ కట్టడంతో మండలంలో ఉన్న పలు శివాలయాలు, శివ నామ స్మరణతో మార్మోగాయి. శుక్రవారం అర్ధరాత్రి నుండి అధిక సంఖ్యలో భక్తులు దగ్గరలోని శివాలయాలకు చేరుకొని పుణ్య స్థానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో వెంచేచియున్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో జరిగిన శివరాత్రి వేడుకలకు జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణవరం గ్రామంలో వెంచేచియున్న శివాలయంలో శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని బుదిరెడ్డి తాతారావు కుటుంబ సభ్యులు పేరిసర్ల శ్రీను సహకారంతో ఆలయంలో గణపతిపూజ, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ప్రత్యేక పూజలతో కూడిన జాగరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మండలంలోని వేలంక గ్రామంలో వెంచేచియున్న ఉమా నీలకంటేశ్వరస్వామి ఆలయానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండలం కృష్ణవరం, గోనేడ, వీరవరం,తోపాటు పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వ్రాత పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు

విశాలాంధ్ర - కాకినాడ : ఆదివారం జరగనున్న పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాత పరీక్ష కొరకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు తెలిపారు. దీనికి సంబంధించి శని వారం జూమ్ సమావేశం ద్వారా జిల్లా లోని పోలీసుల అధికారులతో పరీక్షా కేంద్రాల వద్ద తీసుకుంటున్న భద్రతా పరమైన చర్యలు అభ్యర్థుల సౌలభ్యం కొరకు చేసిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ. జిల్లా వ్యాప్తంగా మొత్తం 21 పరీక్షా కేంద్రాలలలో మొత్తం 16750 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మొదట పేపరుకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్‌కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాల ప్రాథమిక వ్రాత పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి పరీక్షా హాల్‌లోకి అనుమతించనున్నట్టు పేర్కొన్నారు. నిర్దేశిత సమయానికన్నా ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా అభ్యర్థులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లతో పాటు ఒక ఫొటో గుర్తింపు కార్డు మరియు బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకురావాలి. పరీక్షా కేంద్రాల వద్ద సంబంధిత కళాశాల వారిచే మొబైల్ కౌంటర్ మరియు బ్యాగేజ్ కౌంటర్ల ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏ విధమైన ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా హాల్ లోనికి అనుమతించరు. ఈ జూమ్ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన పి శ్రీనివాస్, అడిషనల్ ఎస్పి ఏఆర్, ఎస్‌బిడి ఎస్‌బి డిఎస్‌పి ఎం అంబికా ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం డిఎస్పీలు పి మురళీకృష్ణారెడ్డి, ఎస్ మురళీమోహన్, ఏఆర్ డిఎస్పి వెంకట అప్పారావు, జిల్లాలోని సీఐ, ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు హాజరయ్యారు.

సీఎం జగన్ పేరున ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : ఆ సర్వేశ్వరుని కరుణా కటాక్షాలు అందరిపైనా ఉండా లని బోళా శంకరుడు, నీల కంఠుడు, నామ స్మరణతోనే అనుగ్రహించే పరమేశ్వరుని కోరినట్టు వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. శనివారం మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా రాజమండ్రి నగరంలోని పలు శివాలయాల్లో పరమేశ్వరుడిని ఎంపీ భరత్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఎంపీ తల్లిదండ్రులు మార్గాని నాగేశ్వరరావు, ప్రసూన, ఎంపీ భరత్, మోనా దంపతులకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత గోదావరి గట్టున గల శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దంపతుల పేరున కూడా ఎంపీ భరత్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. అక్కడ నుండి ఈ ఆలయం పక్కనే ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆల్కాట్ గార్డెన్స్ లోగల శ్రీ కన్నమ్మ పేరంటాలు దేవిని ఎంపీ భరత్ దంపతులు, ఆయన తల్లిదండ్రులు దర్శించుకున్నారు. అనంతరం నగరంలోని అయిదు బళ్ళ మార్కెట్, రైల్వే స్టేషను వద్ద మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో ఎంపీ భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో రామసాయి దీప్, కొత్తా బాల మురళి, మింది నాగేంద్ర, డబ్బింగ్ రమేష్, అన్నపూర్ణ రాజు, పిట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పలు శివాలయాలను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దంపతుల గోత్ర నామాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత సుభిక్షంగా ఉండాలని పరమేశ్వరుని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం సీతానగరం మండలం వంగలపూడి రేవు నుంచి పట్టిసీమకు వేసిన మార్గంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్వయంగా ట్రాక్టర్ నడిపి పట్టిసీమ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ మండలంలోని వెస్ట్ గాను గూడెం గ్రామం నందు బ్రహ్మంగారి గుడి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నిర్వహించిన రథయాత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కణుపూరు ఆలయం నందు భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి స్వామి వారి ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకొండ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర - పెదపూడి : మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పెదపూడి మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకోడానికి ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో బారులు తీరారు. గ్రామాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. శివరాత్రి ఉత్సవాలు మండలంలో అన్ని గ్రామాల్లో శనివారం వైభవోపేతంగా జరిగాయి. జి.మామిడాడ గ్రామం శివారు ఎల్ఎస్సురంలో శ్రీ భీమేశ్వరస్వామి, వారి ఆలయం వద్ద సుమారు 10వేల మందికి భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. సంపర గ్రామంలో వీక్షణ ముక్తేశ్వరస్వామి, పైన గ్రామంలో శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పెదపూడిలో శ్రీ శ్యామలాంబ సమేత సోమేశ్వరస్వామి, దోమాడలో శ్రీ ఉమా మాండేశ్వరస్వామి, జి. మామిడాడలో బిక్కవోలు వెళ్లే రోడ్డులో గల శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో కనులు పండుగగా దీపారధాన అర్చన చేసి దీపాలు వెలిగించారు. అలాగే ఆయా ఆలయాలు వద్ద భారీ సెట్టింగ్లు, విద్యుత్తు ఆలంకరణలతో నిర్వహించారు. మండలంలో కరకుదురు, రామేశ్వరం, ఏపీత్రయం, శహపురం, కాండ్రేగుల, పుట్టకొండ, కైకవోలు, కుమార ప్రియం, చింతపల్లి, వేంద్ర, రాజుపాలెం, గండ్రేడు, తదితర గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

కాలబైరవ స్వామిని దర్శించుకున్న పితాని బాలకృష్ణ

విశాలాంధ్ర - ఐ పోలవరం : జనసేనపార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఐ పోలవరం మండలం భైరవపాలెం తీర్దాల మొండి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరి వెంట పోతాబత్తుల గోవిందరాజు, ఒలేటి బాబి, జక్కంశెట్టి పండు, పితాని రాజు, సంగాని నరసింహరాజు, ఒలేటి మణికంఠ, మాదాల శ్రీధర్, పాయసం సాయి, మల్లాడి వెంకటరావు, కర్రి గణేష్, అర్ధడి కామేష్, రేకాడి రాజు, రేకాడి వీరబాబు, బొమ్మిడి సత్తిబాబు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: మహాశివరాత్రి సందర్భంగా పంచారామ క్షేత్రాల్లో ఒకటైన భీమవరం గునుపూడి లోని శ్రీసోమేశ్వర జనార్ధన స్వామివారిని, అమ్మవార్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి ఆ మహాదేవుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ముందుగా ఓ అజ్ఞాత భక్తుడు స్వామివారికి 260 గ్రాముల బంగారంతో తయారుచేసిన హారమును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా స్వామి వారికి అలంకరణ చేశారు. అనంతరం వెంకటేశ్వర సీ ఫుడ్స్, ట్రేడర్స్ అధినేతలు ఆలపాటి తులసి వెంకటరమణ, ప్రీయతమ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పుణ్యక్షేత్రాలు వద్ద భక్తులకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పంచారామ క్షేత్రంలో ఒకటైన ఈ సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుండి కూడా వస్తున్న నేపథ్యంలో దాతలు మజ్జిగ పంపిణీ చేయడం దైవ కార్యక్రమమని అన్నారు. తదనంతరం వీరమ్మ పార్క్ వద్ద వెలిసిన శ్రీ భోగ లింగేశ్వర స్వామి వారిని కూడా ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ కుటుంబ సభ్యులు దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు గ్రంధి రవితేజ దంపతులు కూడా పాల్గొన్నారు.

బలివే రామస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరుజిల్లా బలివే రామస్వామి ఆలయంలో హర హర మహాదేవ శంభో శంఖ రా అంటూ భక్తుల శివనామ స్మరణతో శనివారం ఆలయం మారుమ్రోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి, రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకట రమణతో కలిసి బలివే రామస్వామిని దర్శించి పూజలు చేశారు. ఎన్నో ఏళ్లకు అరుదుగా శనివారం శని త్రయోదశి కలయికతో రెండూ ఒకేసారి రావడం అదేరోజు మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడం భక్తుల పాలిట అరుదైన వరంగా మారింది.దీంతో భక్తులు శనివారం బలివే రామలింగేశ్వర స్వామిని దర్శించడానికి లక్షల్లో తరలి వచ్చారు.బలివే అంతా భక్తులతో శనివారం కిట కిటలాడింది. తమ్మిలేరులో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి బలివే ఉత్సవాలకు వచ్చిన 30 వేల మంది భక్తులకు అల్పాహార విందు ప్రారంభించి స్వయంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ తో పాటు నియోజక వర్గ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

మీనాక్షి సుందరేశ్వర స్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మహాశివరాత్రి సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో వేంచేసి ఉన్న మీనాక్షి సుందరేశ్వర స్వామి శివాలయం వద్ద గ్రామానికి చెందిన సాయి దుర్గ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ కంభంపాటి రాజేష్ స్వామి వారి ఆలయం ముందు 8 అడుగుల ఎత్తు గల అంబికా అగర్బత్తిని వెలిగించి ప్రదర్శన గా ఉంచారు. అనంతరం భక్తులు స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర -కుక్కునూరు : మహాశివరాత్రి పర్వదినాన కుక్కునూరు మండలం లోని పలు శివాలయాలు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. కౌండిన్యముక్తి గ్రామంలో స్వయంభుగా వేంచేసి ఉన్న శ్రీ కౌండిన్య ముక్తేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు.అదే విధంగా పెద్ద రావి గూడెం గ్రామంలోని కేదారేశ్వర ఆలయంలో, కుక్కునూరులోని కుక్కుటేశ్వరాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండే పోటేత్తారు శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి 144 సంవత్సరాల కొకసారి వస్తుందని పండితులు చెబుతున్నారు. దీంతో భక్తులు ఈ రోజున పరమాత్మ శివునికి అభిషేకం, బిల్వార్చన, తైలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు శివనామ స్తోత్రాలు పఠించుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శని త్రయోదశి కూడిన మహాశివరాత్రి రోజున చేసే దానధర్మాలకు వ్రతాలకు జాగారాలకు ఉపవాస దీక్షలకు ఎంతో ఫలితం ఉంటుందని భక్తుల భావన. మండలంలోని శివాలయాలన్ని గోదావరి పరివాహ ప్రాంతం కావడంతో భక్తులు నదీ స్నానాలు చేయడం జరుగుతుందని భావించిన ఆలయ కమిటీలు, పోలీసులు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా గోదావరి నదిలో భక్తులు లోతైన ప్రాంతంలోకి వెళ్ళకుండా స్నాన ఘట్టాలకు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర - కలిదిండి: మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం మండలంలోని కలిదిండి, వెంకటాపురం, గొల్లగూడెం, కోరుకొల్లు, కలిదిండి శివారు భోగేశ్వరలంకలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భోగేశ్వర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్నారు. భక్త జన సంద్రంతో బోగేశ్వర స్వామి ఆలయం కిటకిటలాడింది. భోగేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే జయమంగళ. వెంకటరమణ, పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాత్రి నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు.భోగేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 8 గంటలకు తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సిఐ వైవిఎల్ నాయుడు, ఎస్ఐ మణి కుమార్ ఆధ్వర్యంలో 150 మంది ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - జగ్గంపేట : మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలు, కోనేరులు, సెలయేరులు జనాలతో నిండిపోయాయి శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారు. అన్నట్టుగా ఆ మహా శివుని కృపాకటాక్షాల కోసం తెల్లవారుజాము నుండి పిల్లలు, పెద్దలు పుణ్య స్థానానికి బయలుదేరారు. పలు దేవాలయాలకు వెళ్లే మార్గ మధ్యలో భక్తులు కోసం ప్రసాదాలు, పులిహోర, మజ్జిగలు దాతలు భక్తులకు అందజేశారు. ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈ శివరాత్రికి గొప్ప విశేషం ఉన్నది 144 సంవత్సరముల క్రితం వచ్చిన ఘడియలు ఈ సంవత్సరం వచ్చాయి. అది మహాశివరాత్రి, శనివారం శనిత్రయోదశి కలసి రావడం గొప్ప

విశేషం. అందువల్ల చాలామంది శనీశ్వరునిక అభిషేకములు అలాగే ఆ మహా శివునికి అభిషేకములు పుణ్య స్థానాలతో శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. కొన్నిదేవాలయాల్లో గంటల తరబడి క్యూలైన్లో దర్శనానికి భక్తులు వేచి ఉండవలసి వచ్చింది. ఆ మహాదేవునికి నామస్మరణ హర హర శివ శివ శంభో శంకర అంటూ భక్తులు ఎంతో ఆనందంతో నామస్మరణ చేసుకుంటూ దర్శనాలు చేసుకున్నారు. మరికొన్ని దేవాలయాల్లో తెల్లవారులు భజన కార్యక్రమం నిర్వహించి శివరాత్రి జాగరణ పూర్తి చేశారు.

నియంత పాలనకు చమర గీతం పాడాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్రంలో నియంత పాలనకు చమర గీతం పాడాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అనపర్తిలో పోలీసులు చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మక్కినవారిగూడెం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనపర్తి రోడ్డు షోలో ఉన్న చంద్రబాబు పర్యటనకు ముందుగా అనుమతులు ఇచ్చి చివరి నిముషంలో అనుమతులు లేవని అనడం దారుణం అన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జనసందోహంను చూసి ఓర్వలేక జగన్మోహనరెడ్డి పోలీసులు చేత అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, ఆచంట సూర్యనారాయణ, సర్పంచ్ మెతుకుమిల్లి గోపాలరావు, పిన్నమనేని మధు, జోనుబోయిన సోంబాబు, గండబోయిన శ్రీను,పెద్ది నసత్యనారా యణ, వాసిరెడ్డి రామకృష్ణ, కాసన్ననేని మాధవ రావు, చంద్రం, మోదుగు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కుండలేశ్వరుని దర్శించుకున్న మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర - కాట్రేనికోన : శివరాత్రి సందర్భంగా మండలంలోని శైవ దేవాలయాలు భక్తులతో నిండిపోయాయి. గోదావరి నది పాయల్లో పెద్ద సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రసిద్ధి చెందిన కుండలేశ్వరం శైవక్షేత్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బేబీ దంపతులు కుండలేశ్వరుని దర్శించుకుని పూజలు చేశారు. అలాగే మాగసాని తిప్ప దీవిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల దంపతులు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ దంపతులు కాలభైరవ స్వామిను దర్శించుకుని పూజలు చేశారు. కుండలేశ్వరం ఆలయంలో ముమ్మిడివరం జనసేన పార్టీ ఇన్చార్జి పితాని బాలకృష్ణ కుండలేశ్వరం స్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ జనసేన పార్టీ కార్యకర్తలు భక్తులకు మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు. మాగసాని తిప్ప, సముద్రపు మొగ వద్ద, కుండలేశ్వరం, పల్లంకురు గౌతమీ నది తీరంలోనూ భక్తులు పుణ్య స్నానాలు చేసి ఆలయాల్లో పూజలు చేశారు. చెయ్యేరు, కాట్రేనికోన, పల్లం కురు, నడవపల్లి ఆలయాలలోనూ భక్తుల శివ పూజలు చేశారు. మాగసాని తప్ప, కుండలేశ్వరం ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగాఅలంకరించారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని శివకాశీపురం, కట్కూరులో గల శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ ప్రాంతంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు శివాలయాల్లో పోటెత్తారు. దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న సమారాధన, మంచినీరు, వైద్యం తదితర పలు వసతులను ఏర్పాట్లు చేశారు. వివిధ శాఖల అధికారులు అక్కడే ఉండి ఎప్పటికప్పుడు భక్తులకు సూచనలు ఇస్తూ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

దాతల సహకారం : కట్కూరు శివాలయానికి వచ్చిన వేల మంది భక్తులకు వేలేరుపాడుకు చెందిన రాము మెడికల్స్ వారి ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ అందించారు.

శివాలయాలు భక్తులతో కిటకిట

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి మండలం లో శివరాత్రి సందర్భంగా గోదావరి నది తీరంలో గల పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. త్రయోదశి, శనివారం తో కూడిన పర్వదినం కావటం వలన భక్తుల రద్దీ ఎక్కువైంది. తాళ్ళపూడి లోని ఉమామహేశ్వరస్వామి ఆలయం లోను, ప్రక్కిలంకలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలోను, పెద్దేవం ఛాయా సోమేశ్వర స్వామి ఆలయం లోను, వేగేశ్వరపురం లో. ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో, బల్లిపాడు శివాలయం ల్లోను భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. మనవసేవే మాధవ సేవ అంటూ శివరాత్రి సందర్భంగా తాడిపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు, ప్రక్కిలంక గ్రామాల ఏటిగట్టు పే ఆయా గ్రామాల నాయకులు, యువకులు, విద్యార్థులు పట్టిసీమ వెళ్లి వచ్చే భక్తులకు మజ్జిగ,మంచి నీరు, పులిహోర పంపినిచేశారు.

శివ నామస్మరణతో మారుమ్రోగిన ఈశ్వర ఆలయాలు

విశాలాంధ్ర - రాజానగరం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఈశ్వరఆలయాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి.ప్రస్తుత ఏడాది శివరాత్రి శనివారం రావడంతో మరింత శోభ సంతరించుకుంది.ఈ సందర్భంగా రాజానగరంలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజలింగేశ్వర స్వామి,శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంనికి వేకువజాము నుంచే భక్తులు,మహిళలు పోటెత్తారు.ఉదయం నుండి ఆలయ అర్చకులు కొడమంచిలి శ్రీనివాస్, కొడమంచిలి బాబీ ఆధ్వర్యంలో అయ్యవారికి,అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు తిరిగి ప్రత్యేక పూజలు,లింగోద్భవ కాలంలో పూజలు,హారతులు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు..రాత్రి సమయంలో మహిళలు శివలింగం,ఓం నమశివయ ఆకృతిలో దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా తూర్పు గానుగూడెం గ్రామంలోని శివాలయంలో అర్చకులు శర్మ నేతృత్వంలో ప్రత్యేక శోభ సంతరించుకుంది. దీంతో ఉదయం నుండి అర్ధరాత్రి వరకు శివనామ స్మరణతో ఆలయాలు మారుమ్రోగాగ, భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం నుండి రాజానగరం రహదారి వరకు ప్రతి గ్రామంలో అడుగడుగునా అన్నదానాలు,ప్రసాదాలు వితరణ,మజ్జిగ,పండ్ల రసాలు పంపిణీ చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన పంచారామ క్షేత్రం

విశాలాంధ్ర - సామర్లకోట : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సామర్లకోట చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి (పంచారామ క్షేత్రం) ఆలయం శివనామ స్మరణతో మారు మోగి పోయింది. అర్ధరాత్రి నుండి భక్తులు ఆలయ పుష్కరిణిలో స్నానమాచరించి శివుడు దర్శనానికి బారులు తీరారు. అర్ధరాత్రి పిఠాపురం రాజావారి గోత్రనామాలతో స్వామి వారికి అభిషేక పూజలు అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం అనుమతి ఇవ్వగా అర్ధరాత్రి నుండి రాత్రి పది అయ్యేవరకు ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ ఈవో నాగమల్లేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, సభ్యులు, భక్తులకు దర్శనాలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసుల సహకారంతో క్యూ లైన్లో భక్తులను దర్శనార్థం పంపించారు. దర్శనం అనంతరం ఆలయ బయట ఆవరణలో వాసవి యూత్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సుమారు 15 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వాసవి యూత్ సభ్యులు భారీగా పాల్గొని భక్తులకు ఏ విధమైన లోటు రాకుండా కార్యక్రమాన్ని నిర్వహించారు.

బదిరెడ్డి ఇంట మహా అన్నదానం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండల వైకాపా ఇన్చార్జ్ మూడవ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు గృహంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు వేల మంది భక్తులకు మహాన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోవిందబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు తమ గృహమునందు భక్తులకు అన్నదాన కార్యక్రమం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు. ఇందులో భాగంగా శనివారం 5000 మంది భక్తులకు ఆకలి తీర్చడం ద్వారా ఆ పరమశివునికి అనుగ్రహం పొందగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కాల లక్ష్మణరావు, జువ్విన వీర్రాజు, ముచ్చర్ల విజయ రమేష్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : మహాశివరాత్రి పురస్కరించుకుని మండలంలోని పలు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ముమ్మిడివరం శ్రీ ఉమా సురేశ్వర స్వామి, కుండలేశ్వరం శ్రీ పార్వతి కుండలేశ్వరస్వామి, రాణేలంక శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి, కోమనపల్లి, అన్నంపల్లి, చిన్న కొత్తలంక, అయినాపురం, క్రాప చింతలపూడిపాలెం

మరియు మండల పరిధిలోని శైవ క్షేత్రాలు హర హర మహాదేవ శంభో శంకర శివనామ జపంతో ఆలయాలు మార్మోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

చరిత్ర కలిగిన శివాలయం

విశాలాంధ్ర - కరప : మహాశివరాత్రి సందర్భంగా కాకినాడ రూరల్ కరప మండలం అరట్లకట్ట గ్రామం శివాలయంలో శివ నామస్మరణతో మారుమోగాయి, వేకువజామునుంచే స్వామివారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. శివాలయం అర్చకులు కొంతేటి సూర్యదత్త శివకుమార్ ఆధ్వర్యంలో ఆ మహా శివునికి అభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి తమ మొక్కులను

తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆలయ సేవకులు పరివేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివకుమార్ మాట్లాడుతూ సుమారు 600 వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని ఆనాటి రాజుల కాలంలో పెద్దాపురం గ్రామం నుండి పాలించిన శ్రీ రాజ వత్సవాయి తిమ్మ జగపతి మహారాజు నిర్మించారన్నారు. ఈ ఆలయ మనుగడ కోసం వారి భూములను కొంత్త స్వామివారికి రాసిచ్చారన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర స్వామి వారికి నిత్యం పూజలు, అభిషేకాలు జరుగుతున్నాయని అన్నారు, ఈ ఆలయం ఎండోమెంట్ ఆధ్వర్యంలో నడుస్తుందని తెలిపారు.

శివాలయాల వద్ద అన్నదానం

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలంలోని శివాలయాలు భక్తుల శివ నామస్మరణతో మారుమ్రో గాయి. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రౌతులపూడి శివాలయంలో శివుని పరిసర గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే శివునిగా రౌతులపూడి శివాలయానికి ప్రసిద్ధి. పురాతన కాలము నుండి ఉన్న బావినీళ్లకు ఒక ప్రత్యేకత ఉండటంతో పరిసర గ్రామాల నుండి వచ్చిన మహిళలు, పురుషులు ఉన్నవారు, లేనివారు అనే బేధం లేకుండా బావి నీళ్ళతో ఆలయం వద్ద స్నానాలు చేసి శివుని దర్శించుకున్నారు. మండలంలోని సోంగవరం గ్రామంలో వెలసిన స్వయంభు నాగలింగేశ్వర స్వామి శివాలయం తక్కువ కాలంలోనే ఎక్కువ ప్రసిద్ధి పొందడంతో పరిసర గ్రామాల భక్తులే కాక దూర ప్రాంతం నుండి కూడా వచ్చి శివున్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీలు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం. శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు.మహాశివరాత్రి సందర్భంగా కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అంగర, కండ్రిక తదితర గ్రామాలలో కొలువైనశివాలయాల్లో తెల్లవారు ఝామున నుండే భక్తులు తాకిడి పెరిగింది. భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి హరహర మహా దేవ అంటూ శివాలయంకు చేరుకున్నారు. ఇక అంగర లో కండ్రిక గ్రామంలో పొలాలు మధ్య వెలసిన ఉయ్యాల జంపాల శైవ క్షేత్రంలో త్రయంబకేశ్వరస్వామి దర్శనానికి వేకువ జామునేఅధిక సంఖ్యలోభక్తులు క్యూ కట్టారు. టేకి నుండి అంగర వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్ ప్రక్కన గల ఉయ్యాల జంపాల రహదారి భక్తులతో కిక్కిరిసి పోయింది. కిలో మీటర్ పొడవు గల ఉయ్యాల జంపాల రహదారి కార్లు, ఆటోలుతోట్రాఫిక్ జామ్ అవుటచే, త్రయంభకేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఎంపీచింతా అనురాధ తోట పృథ్వీరాజ్ జడ్పిటిసి పుట్టపూడి అబ్బు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో కాలి నడకన చేరుకున్నారు. ఆలయ సిబ్బంది మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.

మార్చి 2న విజయవాడలో జరిగే మహా ధర్నాకు తరలిరండి

విశాలాంధ్ర -ఇబ్రహీంపట్నం : జగనన్న ఇంటికి 5 లక్షలు ఇవ్వాలని టిట్కో యిళ్ళను సత్వరమే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఇచ్చిన పిలుపుమేరకు మార్చి 2 వ తేదీన టిట్కో జగనన్న ఇళ్ళ లబ్ధిదారులతో విజయవాడలో జరిగే రాష్ట్ర వ్యాపిత మహా ధర్నాకు పేదలంతా వేలాదిగా తరలిరావలసినదిగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, సిహెచ్. కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో శనివారం జరిగిన సభలో సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, జగనన్న ఇంటికి ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చే 1,80,000 రూపాయలు పునాదులకే చాలడం లేదని, కనీసం 5 లక్షలైనా ఇస్తే ఇంటిళ్లపాది శ్రమదానంతో కొంతమేరకు ఇంటిని పూర్తిచేసుకోగలుగుతారని అన్నారు.టిట్కో యిళ్ళ లబ్ధిదారులు వడ్డీలకు అప్పు తెచ్చుకొని 30 వేల నుండి 1,50,000 వరకు సొంత ఇల్లు ఏర్పడుతుందని ఆశతో డబ్బులు చెల్లిస్తే వడ్డీలు పెరిగి అప్పిచ్చిన వారు ఒకపక్క వెంట పడుతుంటే, మరోపక్క బ్యాంకుల నుండి వస్తున్న నోటీసులతో లబ్ధిదారులు సతమతమవుతున్నామని ఆవేదన వెలిబుచ్చుతున్నారని కోటేశ్వరరావు అన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులను కలసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు యిళ్ళ నిర్మాణాలు ఏ స్థితిలో ఉన్నాయో వాస్తవ పరిస్థితులను గత రెండు దఫాలుగా పరిశీలించి లబ్ధిదారులతో అర్జీలను తయారు చేయించడం, దీక్షలు చేయడం, అధికారులను కలిసి వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని, చివరి దశగా మార్చి 2న రాష్ట్రవ్యాప్తంగా విజయవాడకు తరలి వచ్చే వేలాదిమందితో మహా ధర్నా జరగనున్నదని, ఎన్టీఆర్ జిల్లా నుండి లబ్ధిదారులు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వరరావు, రామయ్య, ముసలయ్య, నాసరయ్య, నాగేశ్వరరావు, మార్తమ్మ, గురవమ్మ, ఆదిమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

ప్రభుత్వ విధానాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

విశాలాంధ్ర - మోపిదేవి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడానికి నిరసనగా శనివారం మోపిదేవి ప్రజాశక్తి నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా పాలన నడుస్తుందని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే సూచనలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులను ప్రతిపక్షాల గొంతులను అణిచివేసే అధికార పార్టీ నిరంకుశ వైఖరిని ఖండించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మోపిదేవి మండల పార్టీ అధ్యక్షుడు నడకుదిటి జనార్ధనరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, రాష్ట్ర %ూ.జ% సెల్ ఉపాధ్యక్షులు పోలిమెట్ల ఏసుబాబు, కొక్కిలి గడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఆర్ బి కే కేంద్రాల అనుసంధానంతో యంత్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి అద్దె ప్రాతిపదికన వ్యవసాయ పరికరాలను అందిస్తుంది కానీ అవి సరిగా అందుబాటులో ఉండడం లేదని గతంలో మాదిరిగానే ప్రతి రైతుకు యంత్ర పరికరాలకు సబ్సిడీని అందజేస్తే బావుంటుందని మండలానికి చెందిన పలువు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.